కదిలితే కెరటం

సాయం సమయం

రామకృష్ణా బీచ్ షికారు కొచ్చిన జనంతో సాగర కన్య ధరించిన చీర అంచులా వుంది

కెరటాలు యవ్వన శోభతో ఎగిరెగిరి పడుతున్నాయి

నైటింగేల్ ఒడ్డున కూర్చుని నూతన్ రాకకోసం ఎదురు చూస్తోంది.

ఇంతలో రానే వచ్చాడు నూతన్

"దేవిగారు నా రాకకోసం చాలాసేపటి నుంచి ఎదురు చూస్తున్నట్టున్నారే" అంటూ నవ్వుతూ ఆమె పక్కనే చతికిలబడి కూర్చున్నాడు

అందంగా నవ్వింది నైటింగేల్

నవ్వినప్పుడు బుగ్గలు సొట్టలు పడ్డాయి

ఆ బుగ్గల అందానికి లిప్తకాలం ముగ్ధుడయ్యాడు నూతన్

అవును ఈ రాజాగారి కోసం ఈ దీనురాలు ఇలా అస్తమానం ఎదురు చూడటం తోనే గడిచిపోతోంది ఈ ఎదురుతెన్నులు ఇంకెంత కాలం బాబు?' బుంగమూతి పెడుతూ చిరుకోపంతో అంది నైటింగేల్

అతను అల్లరిగానవ్వాడు

ఆ నవ్వులో అందమైన పెదాల విరుపుకు పరవశించిపోతూ అలాగే చూస్తుండి పోయింది నైటింగేల్

"ఇంకెంతో కాలం లేదులే! మరొక్క నెల అంతే! ఈ లోపలే నాకు వుద్యోగం వచ్చేస్తుంది ఇంటర్వ్యూ ఎలాగూ అయిపోయిందిగా! ఇక అపాయింట్‌మెంట్ ఆర్డర్సు టైప్ చేసి ఇవ్వడమే తరువాయి అమ్మాయిగారి మెడలో మూడుముళ్ళూ వేసేయడం వెంటనే జరిగిపోతుంది సుతారంగా ఆమె చేయి నొక్కుతూ అన్నాడతను

నైటింగేల్ సిగ్గుల మొగ్గయింది

"నీలాంటి విశాల భావాలు గల యువకుడు నా జీవిత భాగస్వామి కాబోవడం నిజంగా నా అదృష్టం!' అంది నైటింగేల్ ఆనందంతో పొంగిపోతూ

"నీలాంటి మంచి యువతిని, అందగత్తెని భార్యగా పొందబోవడం నాదీ అదృష్టమే!' ఆమె కళ్ళలోకి ఆరాధనగా చూస్తూ అన్నాడు నూతన్

'అదృష్టం నీదికాదు నాది

'కాదు నాది '

కాదు నాది '

పోనీ మనిద్దరిదీను సరేనా!" అన్నాడతను హాయిగా నవ్వేస్తూ

ఆ నవ్వుతో ఆమె శృతి కలిపింది

నూతన్! అన్నట్టు చెప్పడం మరిచాను ఈ పత్రిక చూశావా' అంటూ వేనిటీబేగ్ లోంచి ఓ వార పత్రిక తీసి చూపించింది నైటింగేల్

"ఏమిటి ఇందులో విశేషం? ప్రశ్నించాడు నూతన్

నువ్వే చూడు" అంటూ పత్రిక అందించిందతనికి

నూతన్ ఆ పత్రిక అందుకుని చూశాడు

ఆ వార పత్రిక పేరు "నవతరం'

అట్ట పేజీ తిరగేశాడు

మొదటి పేజీలోనే ఒక ప్రకటన ఇలా దర్శనమిచ్చింది

నేడు సమాజంలో వరకట్న దురాచారం వేళ్ళూనుకుని శాఖోపశాఖలుగా విస్తరిల్లుతూ నానాటికీ ప్రబలిపోతోంది. రోజూ ఉదయం లేవగానే వరకట్న హత్యల దారుణాల గురించి పత్రికల్లో ఎన్నో వార్తలు చదువుతున్నాం మనం. అందుకే ఆ కట్న పిశాచాన్ని రూపుమాపాలని , యువతీ యువకులను ప్రోత్సహించడానికి మా పత్రిక ఓ నిర్ణయం తీసుకుంది కట్నం లేకుండా పెళ్ళి చేసుకోవా లనుకునే యువతీ యువకులు తమ ఆదర్శాలు రాసి ఫోటోలతో సహా పంపిస్తే వీలు వెంబడి వాటిని వరుసగా ప్రచురిస్తాం కట్నాల రక్కసిని రూపు మాపడమే మా ముఖ్యోద్దేశం ఇదే మా ధ్యేయం! యువతీ యువకులు మా పవిత్ర ఆశయానికి కంకణం కట్టుకుని ముందుకు రాగలరని ఆకాంక్షిస్తున్నాం సెలవ్!

–సంపాదకుడు

నూతన్ ఆ ప్రకటన చదివి–

ఆహా! ఈ పత్రికా సంపాదకులు యువతీ యువకులకు ఎంత చక్కటి అవకాశం కల్పించారు! నిజంగా వాళ్ళకి మనం చేతులెత్తి నమస్కరించాలి అంటూ తన హర్షాన్ని ప్రకటించాడు

ఆ సంపాదకులకు మనం నమస్కరించనవసరంలేదు నూతన్! మనలాంటి యువతరానికి తిరిగి వాళ్ళే చేతులెత్తి నమస్కరిస్తారు ఎందుకో తెలుసా? సమాజంలో మంచి మార్పులు తెచ్చేవి

పత్రికలే! యువతని చైతన్యవంతం చేసేవి అవే! ఈ సమాజం ప్రగతిపథం వైపు పయనిస్తుంటే-- అలాంటి పత్రికలు స్థాపించిన సంపాదకులు ధన్యచరితు లవుతారు. ఆ ఆనందంలో వాళ్ళే మనకు చేతులెత్తి నమస్కరిస్తారు" అంది నైటింగేల్.

"నువ్వన్నది నిజం నైటింగేల్! సమాజంలో మార్పుకి కారణం పత్రికలే! వాటిని స్థాపించిన

డాక్టర్ సత్యశ్రీ &
సారె రామమోహన రావు

సంపాదకులు నిజంగా ధన్యజీవులు" మెచ్చుకున్నాడు నూతన్.

"అయితే ఈ పత్రిక్కి నీ ఫోటో పంపు. కట్నం లేకుండా పెళ్ళి చేసుకోవాలనే నీ ఆశయం రాయి. కట్నాల రక్కసి కరాళ నృత్యం చేస్తున్న ఈ సమాజంలో నేటి యువతరానికి నీ ఆదర్శం కనువిప్పు కలిగించాలి. అదే నా కోరిక" చెప్పింది నైటింగేల్.

"అలాగే నైటింగేల్! తప్పకుండా నా ఫోటో పంపిస్తాను. నేటి యువతకి నా ఆదర్శం కొంత కాకపోతే కొంత అయినా కనువిప్పు కలిగిస్తే నా జన్మ ధన్యమౌతుంది". ఆవేశంగా....ధృఢంగా అన్నాడు నూతన్.

సాగర కెరటాలు అతని మనసులోని ఆశయంలా ఆవేశంతో ఉప్పొంగి పడుతూ తీరాన్ని తాకుతున్నాయి.

"వెరీగుడ్! రేపే నీ ఫోటో పంపు. పత్రిక నీదగ్గరే వుంచు" అంటూ మెచ్చుకుంది నైటింగేల్.

అప్పటికి బాగా చీకటిపడింది.

బీచ్‌లో లైట్లు వెలిగాయి.

ఆదర్శాన్నే తమ ఊపిరిగా భావించే ఆ ప్రేమికులిరువురూ లేచి నిలబడి ఇళ్ళముఖాలు పట్టారు.

వాళ్ళ మనసులలోని ఆదర్శాలకి ప్రతీకలా సాగర కెరటాలు మరింత ఎత్తుగా ఆవేశంతో ఎగిసెగిసి పడుతూ తీరాన్ని తాకుతున్నాయి.

* * * * * * * * *

ఆరోజు సాయంకాలం.

ఎప్పటిలా రామకృష్ణా బీచ్ జనావళితో సముద్రం ధరించిన చీర అంచులా కళకళ లాడుతోంది.

తీరమనే తన ప్రియుడితో సాగర కెరటాలు సరసమాడుకుంటున్నాయి.

వాళ్ళిద్దరూ ఒద్దున కూర్చునివున్నారు.

నైటింగేల్ ఇసుకలో పిచ్చుకగూడు కడుతోంది.

నూతన్ చిలిపిగాఆమె కాలుమీదకాలు వేశాడు.

గూడు విరిగిపోయింది.

పాదంకింద పాదం చిక్కుకుంది!

ఆమె విసురుగాకాలు లాక్కుంది.

"ఛీ! పెంకి" బుంగ మూతిపెడుతూ చిరుకోపంగా అందామె.

అల్లరిగానవ్వా డతను.

"నా గూడు విరగ్గొట్టావేం?" కోపాన్ని అభినయిస్తూ అడిగింది.

"ఆ గూడు విరగ్గొట్టినా నీకోసం మరో గూడు నాదగ్గర సిద్ధంగావుంది." అన్నాడు నూతన్.

"ఏదీ? ఎక్కడ?" చుట్టూ పరికించి చూస్తూ అందామె.

"కనిపించటం లేదూ!?"

"లేదు."

"ఇదిగో! ఇక్కడ" అంటూ షర్టు గుండీ తొలగించి అతని ఛాతీ ఎదమవైపు చూపుడువేలు పెట్టి చూపించాడు.

ఆమెసిగ్గుతో తల దించుకుంది.

"అవును. ఆ గూడు నాదే!" అంది మురిసిపోతూ.

"ఈ గూడు ఎప్పటికీ నీదే నైటింగేల్! ఇది మాత్రం ఎన్నడూ విరగదు. ఈ గూటిలో శాశ్వతంగా నువ్వే కాపుర ముంటావు!" ఆర్తిగా ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాడు నూతన్.

నైటింగేల్ చాలాసేపు ఆరాధనా దృక్కులతో అతనినే చూస్తూండి పోయింది

అన్నట్టు అతగతం మరిచాను నవతరం వార పత్రిక్కి నీ ఫోటో పంపావా? అడిగిందామె

పంపాను నీకు మరో గుడ్ న్యూస్ కూడావుంది

ఏమిటది?

నాకు నిన్ననే పోస్టులో అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందింది రేపటి నుంచి నేను వుద్యోగానికి హాజరు కావాలి చెప్పాడు నూతన్

ఓ ఫెంటాస్టిక్' ఎగిరిగంతేసి నంత పని చేసింది నైటింగేల్

ఇక మన పెళ్ళి త్వరలో నే జరిగి పోతుంది కట్నం లేకుండా పెళ్ళి చేసుకోవాలనే మన ఆదర్శం త్వరలో నే నెరవేర బోతోంది' అన్నాడతను

నైటింగేల్ ఆనందం అవధులు దాటింది

ఆమె ఆనందం లాగే సాగర కెరటాలు కూడ అవధులు లేనట్టుగా ఎగిరెగిరి పడుతూ తీరాన్ని తాకుతున్నాయి

★ ★ ★ ★

'ప్రేమించి పెళ్ళి చేసుకోవడం పెద్ద గొప్ప కాదు అది అందరికీ తెలుసు' అన్నారు ఆనందరావు గారు

అవును నాన్నగారూ! మీరన్నది నిజం! ప్రేమించి పెళ్ళి చేసుకోవడం పెద్ద గొప్పేమీ కాదు గాని కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకోవడంలోనే అసలు గొప్పంతా వుంటుంది! అదే నిజమైన ఆదర్శం! అదే అసలు సిసలైన పెళ్ళి అవుతుంది! ఏమంటారు?" అడిగాడు నూతన్.

"పిచ్చివాడా!" నవ్వారు ఆనందరావుగారు.

"నా నిర్ణయం, నా ఆశయం మీకు పిచ్చిదిగానే కనిపించవచ్చు! నేను పిచ్చివాడినని మీరనుకోవచ్చు! కాని, కట్నం లేకుండా పెళ్ళి చేసుకోవాలనుకునే నా ఆశయానికి ఎన్ని అడ్డంకులొచ్చినా లక్ష్య పెట్టను' నూతన్ కంఠం దృఢంగా, దీక్షగా పలికింది

'చూడు ఆ తాడేపల్లిగూడెం వాళ్ళు లక్ష కట్నం ఇస్తా మన్నారు యాభై కాసుల బంగారం పెడతా మంటున్నారు నీకు కావాలంటే స్కూటర్ కూడ

కడలి కెరటం

కొనిస్తారట! నిక్షేపం లాంటి సంబంధం అది ఎల్ల కాస్త నల్లగా వుంటే ఏం? వెతుక్కుంటే నలుపులోనూ తెలుపు అందాలు కనిపిస్తాయి! కట్నం పేరిట వచ్చే అంత డబ్బు మన జన్మలో కళ్ళ చూడగలమా? నువ్వే చెప్పు' అన్నారు ఆనందరావు గారు

నూతన్ మాట్లాడ లేదు

మౌనంగా వుండి పోయాడు

చూడు నూతన్! ఈ రోజుల్లో అంత డబ్బంటే మాటలు కాదు లక్ష రూపాయలు కట్నం అంటే మామూలు విషయమా? దానికి తోడు యాభై కాసుల బంగారం అంటే అదో లక్షపైనే వుంటుంది ఇకపోతే స్కూటర్ అదీ పదిహేను, ఇరవై వేలకు తగ్గదు ఇంకా ఆపైన పెళ్ళయ్యాక పండగలని, పబ్బాలని పెట్టు పోతలు వుండనే వుంటాయి వద్దంటే డబ్బొచ్చి పడుతుంది లేనిపోని ఆశయాలకి పోయి, ఆలోచనా రహితంగా ప్రవర్తించి, లక్షలు విలువ చేసే సంబంధాన్ని పోగొట్టుకోకు వచ్చే కట్నాన్ని కాలదన్నుకోకు బాగా ఆలోచించుకొని ఒక నిర్ణయానికిరా!" అని హెచ్చరించి అక్కడి నుంచి నిష్క్రమించారు ఆనందరావుగారు.

ఆ మాటలు నూతన్ చెవుల్లో గింగురు మన్నాయి.

అతను ఆలోచనలో పడ్డాడు.

కళ్ళముందు లక్షల కట్టలు మెదిలాయి.

బంగారం కదలాడింది.

స్కూటర్ గిర్రున తిరిగింది.

పెట్టుపోతలు గుర్తొచ్చాయి.

ఆ వెనకనే అతని ఆశయం కూడ మదిలో మెదిలింది.

హు!

ఆశయం

ఆశయం

ఆశయం

అవును! ఆశయం సాదిస్తే ఒరిగే దేముంది? బూడిద తప్ప!

ఆదర్శాన్ని పాటించడం కోసం ఓ మెడలో పసుపుతాడు కడితే ఒరిగేది!?

ఏమీ లేదు!!

అదే ఆదర్శాన్ని వదిలేసుకొని మరో మెడలో ఓ పసుపుతాడు కడితే ఒరిగేవి?

లక్షలు!

ఆదర్శమా?

లక్షలా?

జీవితానికి ఏది ముఖ్యం?

నూతన్ మనసులో పోరాటం జరుగుతోంది

తుదకు ఆ పోరాటంలో –

ఆదర్శం ఓడిపోయింది

లక్షలు గెలిచాయి

మనసులో ఒక నిర్ణయానికి వచ్చాడు నూతన్

★ ★ ★ ★

ఆ రోజు సాయంకాలం రామకృష్ణా బీచ్‌లో నైటింగేల్‌ని కలిశాడు నూతన్

సాగర కెరటాలు ఒడ్డుని ఒరుసుకుంటూ విరిగి వెనక్కు వెళ్ళిపోతున్నాయి

అతను మౌనంగా కూర్చుని వున్నాడు

అలా వున్నావేం నూతన్? అడిగింది నైటింగేల్

అతను అదోలా నవ్వాడు.

ఆ నవ్వులో అందమైన పెదాల విరుపు లేదు.

ఆ నవ్వు కొత్తగా వింతగా అనిపించిందామెకు. ఆ నవ్వులో నిర్మలత్వం లేదు. స్వచ్ఛత అంతకన్నా కానరాలేదు.

ఆ నవ్వు చూడగానే నైటింగేల్ మనసు ఏదో చెడు శంకించింది.

"ఏమి లేదు. కాస్త వంట్లో నలతగా వుందంతే!" అన్నాడు నూతన్.

ఆమె అతన్ని అనుమానంగా చూసింది

నూతన్ ముఖంలో ఎక్కడా సుస్తీ చేసిన జాడ కొంచెం కూడ కానరాలేదామెకు

"లేదు నూతన్! నీకు వంట్లో బాగానే వుంది నువ్వేదో దాచి నాతో అలా అని అబద్ధం ఆడుతున్నావు కదూ? అవునా?' అడిగింది నైటింగేల్

నూతన్ మళ్ళీ అదోలా నవ్వాడు

'అవును అన్నాడు

"నువ్వు నా నుండి దాచిన ఆ విషయం ఏమిటో చెప్పు నేనేమీ అనుకోను అంది నైటింగేల్

కాని, అది నీకెలా చెప్పాలో తెలీటం లేదు నైటింగేల్!" బాధగా అన్నాడతను

ఫరవాలేదు చెప్పు

మరి నువ్వు బాధపడతావేమో!'

నేనేమీ బాధపడను చెప్పు ఫరవాలేదు '

"నన్ను క్షమించు నైటింగేల్! నిన్ను నేను పెళ్ళి చేసుకోలేను' ఎటో చూపులు తిప్పి అన్నాడు

అంతే!

ఆమె స్థాణువే అయింది

చాలాసేపు అలాగే చలనరహితంగా వుండి పోయింది

తరువాత తేరుకుని–



ధర్మపథం వక్తృత్వం



ఉత్తమ గుణాల్లో కొన్ని సహజంగా అలవడి ఉంటాయి. కొన్ని అభ్యాసంవల్ల లభిస్తాయి. "అభ్యాసేన న లభ్యంతే చత్వారః సహజా గుణాః, దాతృత్వం ప్రియ వకౄత్వం కవిత్వ ముచి తజ్ఞతా." అని పెద్దల నానుడి. దానం చెయ్యడం, ప్రియంగా మాట్లాడుట, కవిత్వం, ఔచిత్యం అనేవి పుట్టకతో వచ్చేవే కాని అభ్యాసంవల్ల అలవడవు.

మంచివక్తగా తయారవడం అటు షంటిదికాదు. వకౄత్వమనేది అలవాటు పైనే ఆధారపడి వుంటుంది. వ్యక్తి ప్రతిభావంతుడే కావచ్చును. నలుగురి మధ్యా కూర్చుని యిష్టాగోష్ఠితో సయుక్తికం మాటలాడి ప్రశంసలు పొందవచ్చును. కాని వేదికపై కెక్కి మాటలాడలేకపోవచ్చును. వక్త కాని వాడు ఉపన్యసించలేడు. ప్రతిభా వంతులు కూడా వేదికకెక్కి నోటమాట వెలువడక నవ్వుల పాలు కావడం ఉన్నది.

ఒకవ్యక్తి పేరు నరసింహాచార్యులు. కాని, ఆయనను అందరూ "రంగనాయకులుగా" రనే పిలిచేవారు. ఆపేరెలా వచ్చినదీ తెలియదు. ఆపేరుతో పిలిస్తే ఏమీ అనుకునేవారుకారు. అసలు పేరు ఏ కొద్ది మందికో కాని తెలియదు. ఆయన తమ ఇంటి అరుగుపై కూర్చుని నలుగురితోనూ ఇష్టాగోష్ఠి జరిపేవారు. యుక్తిపరులు. అందరికీ చక్కని సలహాలిచ్చేవారు. జాతీయవాది. కాని ఎన్నడూ సభ కెక్కలేదు.

ఒకసారి ఆ వూళ్లో ఒక సభ జరిగింది. పైచోట్లనుంచి కొందరు కాంగ్రెసు నాయకులు వచ్చారు. జనం కూడా నలభై ఏభై మందికి ఎక్కువగా లేరు. ఒకరిద్దరు ప్రసంగించాక సభాధ్యక్షుడు, "ఇకమీద రంగనాయకులుగారు మాట్లాడతారు" అని, ఆయనను వేదికపైకి రమ్మని ఆహ్వానించాడు. ఆయన వేదికపై కెక్కేసరికి ముచ్చెమటలూ పోశాయి. నోటమాట రాలేదు. తడువుకుంటూ నాపేరు రంగనాయకులు కాదు. నరసింహాచార్యులు. నిశ్చయము. ముమ్మాటికీ నిశ్చయము. నేను జాతీయ వాదిని. నిశ్చయము. ముమ్మాటికీ నిశ్చయము" అని చెప్పి, మరి మాట రాక కిందికి దిగిపోయారు. సభ నవ్వులతో నిండిపోయింది. తెలివి తేటలూ, ఆలోచనలూ ఉన్నా, ఉపన్యసించే అలవాటు లేనందువల్లనే ఇలా జరిగింది.

ఉపన్యాసం ఇవ్వడానికి అలవాటు పడాలి. వకౄత్వం ఉండాలి. అది వున్నప్పుడు ఉపన్యాసంలో విషయం లేకపోయినా - చెప్పినది అర్థం కాకపోయినా అందరూ "బాగా ఉపన్యసించారు" అని మెచ్చుకుంటారు.

సభల్లో ఉపన్యసించే నాయకుల్లో చాలామంది ముందు వకౄత్వాన్ని అలవాటు చేసుకుంటారు. చెప్పవలసిన విషయాన్ని పదిసార్లు మననం చేసుకుంటారు. లేకపోతే, వేదికనెక్కేసరికి చాలా విషయాలు మరపునకు రావచ్చును. అందువల్లనే మననం కావాలి. అలవాటువల్ల ధోరణి కలుగుతుంది. "అనగ నన రాగ, మతిశయిల్లుచునుండు - తినగ తినగ వేము తియ్యనుండు" అనిగదా వేమన సూక్తి. మనం మంచి వక్తలం కావాలంటే దానికి తగిన అభ్యాసం ఎంతైనా అవసరం.

—బులుసు వేంకట రమణయ్య

"నువ్వు నాతో పరాచిక మాడుతున్నావా?" అని అడిగింది అనుమానం తీరక

"లేదు నైటింగేల్ నేను హాస్యమాడటంలేదు నిజమే చెబుతున్నాను!" అన్నాడతను.

"కారణం ఏమిటి?" అని అడిగింది

"లేనిపోని ఆదర్శానికి పోయి లక్షలు విలువ చేసే కట్నాన్ని వదులుకోవడం నా కిష్టం లేదు. మా నాన్నగారు నాకో ఖరీదైన సంబంధం చూశారు నేను ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకోదలచుకున్నాను. నిన్ను కాదంటున్నందుకు నన్ను మన్నించు" సీరియస్‌గా అనేసి అక్కడి నుంచి లేచి నిలబడి వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు నూతన్.

'హుఁ" బాధగా నవ్వుకుంది నైటింగేల్

కళ్ళలో నీళ్ళూరాయి

బొట్లు బొట్లుగా బుగ్గల మీదుగా జాలు వారుతూ ఇసుకలో ఇంకి పోతోందా కన్నీరు

ఆమె వానిటీ బేగ్‌లోంచి ఆ రోజే మార్కెట్లోకి విడుదలైన "నవతరం" వారపత్రిక బయటికి తీసింది. ఆ పత్రిక ఆమె నూతన్‌కి ఇద్దామని వెంట తెచ్చింది.

పేజీలు తిరగేసి చూసింది.

ఓ పేజీలో నూతన్ ఫోటో ప్రచురింపబడి వుంది.

ఆ ఫోటో కింద- తను అసలు కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకుంటాడని, అది తన జీవితాశయమని, కట్నం తీసుకునే యువకులు తన దృష్టిలో నీచులని, నికృష్టులని. ఇంకా ఏవేవో పెద్ద పెద్ద పదాలు ప్రయోగిస్తూ అతను రాసిన మేటరు అచ్చు అయివుంది

నైటింగేల్ పెదాలపై బాధాపూరితమైన ఓ శుష్కహాసం వెలిసింది.

"వరకట్నమా! వర్ధిల్లు!! వర్ధిల్లు!!!" అస్పష్టంగా.. ఆవేదనగా గొణుక్కుంది.

అప్పుడే ఓ కదలి కెరటం నూతన్ మనసులోని ఆశయంలా ఆవేశంగా ఎగిరెగిరి పడుతూ వచ్చి ఒడ్డుని తాకి విరిగి వెనక్కి వెళ్ళి పోయింది.

నైటింగేల్ ఆ కెరటాన్ని చూస్తూ అలాగే నిస్తేజంగా వుండి పోయింది. □